ఈనాడు
epaper.eenadu.net

# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి



జ్యోతి వెలిగిస్తున్న ఏసీపీ రమేశ్, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, ఏపీఏ జీఎం నాగేశ్వరరావు

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని, వారిపై నిరంతరం పర్యవేక్షణుండాలని గోదావరిఖని ఏసీపీ రమేశ్ సూచించారు. రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏసీపీ రమేశ్, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, ఏపీఏ జీఎం నాగేశ్వరరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, మంథని సీఐ స్వామి, ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

Date : 12/08/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

నమస్తే తెలంగాణ

# విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ముఖ్యం

రామగిరి, ఆగస్టు 11: పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. పిల్లలు తప్పు చేసినప్పుడు వారిని సమర్థించకుండా సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. స్థానిక జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బీ.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేశ్, సింగరేణి ఆర్జీ-3 జీఎం మధుసూదన్, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. నూతనంగా ఇంజనీరింగ్ కాలేజీలో అడుగిడుతున్న విద్యార్థులు సీనియర్లను అనుసరిస్తూ నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అటెండెన్స్ విధానం, క్రెడిట్స్ పరీక్షలు, సబ్జెక్టులపై అంశాలపై అవగాహన కల్పించారు.

12/08/2026 | Peddapalli | Page : 2
Source : https://epaper.ntnews.com/

నవతెలంగాణ

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి




**నవతెలంగాణ-రామగిరి**

విద్యార్థులు నిర్ణీత లక్ష్యంతో ముందుకెళ్లాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు. మంథని జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమానికి ఏసీపీ రమేష్, సింగరేణి ఆర్జీ-3 ఏపీఏ ఏరియాల జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై నిత్యం ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. విద్యార్థులు చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. మంథని కళాశాలకు మంచి పేరు ఉందని, దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు. కళాశాల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. మంథని సీఐ బుద్దే స్వామి, రామగిరి ఎస్సై తాడవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
12 Aug 2026 - Page 11



సూర్య
www.suryaa.com

# పిల్లలపై పర్యవేక్షణ లేకపోతే భవిష్యత్తు దెబ్బతింటుంది

## - పిల్లల పెంపకం ఒక టాస్క్ - ఏసీపీ మడత,జీఎం లు సుంకర, కొలిపాక

**సూర్యసెంటినరీ కాలనీ**

పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల తప్పిదాలు లేకుండా వీరిపై పర్యవేక్షణ ఉండాలని, దీనిని ఒక బాధ్యతగా భావించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంథని జే.ఎన్.టీ.యు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బులుసు.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిలుగా ఏసిపి, సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం సుంకర. మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు జీఎం కొలి పాక నాగేశ్వర్ రావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచాలన్నారు. ముఖ్యంగా వీరి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు.



పిల్లలు తప్పు చేస్తే సమర్థించ వద్దు అన్నారు. విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలే తప్ప ఇతర వ్యవహారాల్లో తలదూర్చవద్దు అన్నారు. పిల్లలు తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా నిల్చుండేలా చేయవద్దని హితువు పలికారు. ముఖ్యంగా డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవాలే తప్ప గతి తప్పరాదు అన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని చక్కటి భవిష్యత్తును పొందాలని సూచించారు. మంథని కళాశాలకు మంచి పేరు ఉందని, దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు. కళాశాల చుట్టు ప్రక్కల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

www.manatelangana.news
మన తెలంగాణ

# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

## – గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



మనతెలంగాణ/రామగిరి : పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల తప్పిదాలు లేకుండా వీరిపై పర్యవేక్షణ ఉండాలని, దీనిని ఒక బాధ్యతగా భావించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిలుగా ఏసిపి, సింగరేణి సంస్థ ఆర్జి3 జిఎం మధుసూదన్, అడ్రియాల ప్రా జెక్టు జిఎం కొలిపాక నాగేశ్వర్ రావ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈసందర్భంగా మాట్లాడుతూ పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచాలన్నారు. ముఖ్యంగా వీరి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. పిల్లలు తప్పు చేస్తే సమర్థించ వద్దు అన్నారు. విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలే తప్ప ఇతర వ్యవహారాల్లో తలదూర్చవద్దు అన్నారు. పిల్లలు తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా నిల్చుండేలా చేయవద్దని హితువు పలికారు. ముఖ్యంగా డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవాలే తప్ప గతి తప్పరాదు అన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకోని చక్కటి భవిష్యత్తును పొందాలని సూచించారు. మంథని కళాశాలకు మంచి పేరు ఉందని, దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు. కళాశాల చుట్టు ప్రక్కల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

- డ్రగ్స్, చట్టవ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్లొద్దు
- మంథని జేఎన్టీయూ కాలేజీలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



రామగిరి, ఆగస్టు 11 (విజయ క్రాంతి)పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ వారి ప్రవర్తన, స్నేహాలు, కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు. పిల్లలు చేసే తప్పులను సమర్థించకుండా, చిన్న వయస్సులోనే వారికి మంచి చెడులపై అవగాహన కల్పించాలన్నారు.మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్తో పాటు సింగరేణి సంస్థ ఆర్జీ3 జీఎం మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు జీఎం కొలిపాక నాగేశ్వరరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు నిత్యం కన్నేసి ఉంచాలని, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, అనవసర వ్యవహారాల్లో తలదూర్చి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. విద్యార్థుల తప్పిదాల కారణంగా తల్లిదండ్రులు చట్టం ముందు దోషులుగా నిలబడే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు.మంథని జేఎన్టీయూ కళాశాలకు మంచి పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టేలా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఏసీపీ కోరారు. కళాశాల పరిసరాలపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా హాజరు, క్రెడిట్లు, పరీక్షలు, సబ్జెక్టులు తదితర అంశాలపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

ABN ఆంధ్రజ్యోతి

# విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**రామగిరి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. మంథని జెన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జీఎంలు మధుసూదన్, నాగేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచుతూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా




జేఎన్‌టీయూలో ఓరియెంటేషన్ ప్రారంభిస్తున్న ఏసీపీ మడత రమేశ్, జీఎంలు

నిలబెట్టే విధంగా చేయవద్దని అన్నారు. డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. కళాశాల సౌకర్యాలను వినియోగించుకుని మంచి భవిష్యత్ పొందాలన్నారు. కళాశాలకు మంచి గుర్తింపు ఉందని దీన్ని అదే విధంగా కొనసాగించాలని సూచించారు. కళాశాల చుట్టూ పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండెన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

ఆంధ్రప్రభ

# డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లొద్దు..

- జీవితాలు నాశనం చేసుకోవద్దు..
- ఖని ఏసీపీ మడత రమేష్




సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

**రామగిరి, ఆగస్టు 11 (ఆంధ్రప్రభ)** : పిల్లలు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, పెంపకంలో తల్లిదండ్రుల తప్పిదాలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ బి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా ఏసిపి రమేశ్, సింగరేణి సంస్థ ఆర్జి3 జిఎం మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు జిఎం కొలిపాక నాగేశ్వర్రావు హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచాలన్నారు. ముఖ్యంగా వీరి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. పిల్లలు తప్పు చేస్తే సమర్థించ వద్దన్నారు. విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలే తప్ప ఇతర వ్యవహారాల్లో తలదూర్చవద్దన్నారు. పిల్లలు తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా నిల్చుండేలా చేయవద్దని హితవు పలికారు. ముఖ్యంగా డ్రగ్స్‌లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవాలే తప్ప గతి తప్పరాదన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకోని చక్కటి భవిష్యత్తును పొందాలని సూచించారు. మంథని కళాశాలకు మంచి పేరు ఉందని, దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు. కళాశాల చుట్టు ప్రక్కల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్, క్రెడిట్స్, పరీక్షలు, సబ్జెక్టులపై విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

అక్షర వేదం
12/08/2026 10:34 am
https://aksharavedam.in/epaper/

# విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలి

**-డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**-ఏసిపి మడత రమేష్**






**రామగిరి,ఆగస్టు 11,అక్షర వేదం:**
పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల తప్పిదాలు లేకుండా వీరిపై పర్యవేక్షణ ఉండాలని,దీనిని ఒక బాద్యతగా భావించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు.మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిలుగా ఏసిపి,సింగరేణి సంస్థ ఆర్జి3 జీఎం మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్టు జీఎం కొలిపాక నాగేశ్వరరావ్ లు హజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపై నిత్యం కన్నేసి ఉంచాలన్నారు.ముఖ్యంగా వీరి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. పిల్లలు తప్పు చేస్తే సమర్థించ వద్దు అన్నారు. విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలే తప్ప ఇతర వ్యవహారాల్లో తలదూర్చవద్దు అన్నారు.పిల్లలు తల్లిదండ్రులను చట్టం ముందు దోషులుగా నిల్చుండేలా చేయవద్దని హితువు పలికారు.ముఖ్యంగా డ్రగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సాధించుకునేందుకు రహదారి ఏర్పాటు చేసుకోవాలే తప్ప గతి తప్పరాదు అన్నారు.సౌకర్యాలు సద్వినియోగం చేసుకోని చక్కటి భవిష్యత్తును పొందాలని సూచించారు. మంథని కళాశాలకు మంచి పేరు ఉందని,దీన్ని అదే విధంగా కొనసాగించాలన్నారు.కళాశాల చుట్టు ప్రక్కల పరిసరాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా అటెండన్స్,క్రెడిట్స్, పరీక్షలు,సబ్జెక్టులపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

సాక్షి

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

- గోదావరిఖని ఏసీపీ రమేశ్
- ఘనంగా ఓరియేంటేషన్ డే

**రామగిరి:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని గోదావరిఖని ఏసీపీ రమేశ్ సూచించారు. పన్నూర్ మంథని జేఎన్టీయూలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఓరియేంటేషన్ డేలో సింగరేణి ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఏసీపీ మాట్లాడుతూ, విద్యార్థులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉత్సాహంతో ఉండాలని సూచించారు. లక్ష్యం కోసం పట్టుదలతో శ్రమించాలని, పరిజ్ఞానాన్ని సమాజం కోసం వినియోగించాలని, సమయపాలన కచ్చితంగా పాటించాలని చెప్పారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. కళాశాల పరిసరాల్లో పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్, మంథని సీఐ స్వామి, రామగిరి ఎస్సై శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.